

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 6వ రోజు ఆదివారం తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కీర్తి ప్రతిష్ఠల గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు ఎస్కె మీరాభి, టీచర్‌లు పి రోశయ్య , కిరణ్ కుమార్ ,సుబ్బారావు, బాబు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. విద్యార్థులు నత్య ప్రదర్శన ,స్కిప్పింగ్ ఆట మొదలగు ఆటలు ఆడి ఈ వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ వారం రోజులు వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు నేడు బహుమతులు అందజేస్తామని గ్రంథ పాలకురాలు పి నాగరాజని తెలిపారు.

పాలస్తీనా ప్రజలపై దాడులు అమానుషం

ఇజ్రాయిల్ తక్షణమే యుద్ధాన్ని నిలిపివేయాలి - 'ప్రపంచ శాంతి వర్ధిల్లాలి' సదస్సులో వామపక్షాలు

ప్రజాశక్తి-నెల్లూరు

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం దాడులకు పాల్పడటం అమానుషమని, కేవలం జాతి నిర్మూలన కోసమే యుద్ధం పేరుతో ఇటువంటి దాడులకు ఇజ్రాయిల్ పాల్పడు తుందని, తక్షణమే యుద్ధాన్ని నిలిపివేయాలని వామ పక్షపార్టీలు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని టౌన్ హాలులో పాలస్తీనా ప్రజానీ కానికి మద్దతుగా 'ప్రపంచ శాంతి వర్ధిల్లాలి' అన్న అంశంపై వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫారం రాష్ట్ర కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఇజ్రాయిల్, పాలస్తీనా పై చేస్తున్న దాడులు గురించి వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు మూలం రమేష్, దామా అంకయ్య మాట్లాడుతూ తమ సొంత ప్రాంతంలోనే 75 ఏళ్లుగా తమ దేశం ఏర్పాటు కోసం పోరాడుతూ శరణార్థులుగానూ, బంధీలు గానూ జీవిస్తున్న పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అధునాతనమైన ఆయుధాలతో వైమానిక దాడులు, భూతల దాడులకు పాల్పడటం హేయమన్నారు. ఇజ్రాయిల్ దేశం యుద్ధం పేరుతో 'జాతి నిర్మూలన'కోసం పాలస్తీనాపై దాడులకు తెగబడుతుం దన్నారు. తన ఆధిపత్యాన్ని చాటు కొనేందుకు కుట్రపూరి తంగా వ్యవహరి స్తూ ఆస్పత్రులు, శరణార్థుల శిబిరాలు, నివాస ప్రాంతాలపై కూడా నిరంతరమూ బాంబులు వేయడం సరికాదన్నారు. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు కొన్ని వేలమంది పిల్లలు మృతి చెందారన్నారు. న్యాయ పోరాటం చేస్తున్న పాలస్తీనా ప్రజలకు కమ్యూనిస్టు పార్టీలు పూర్తి మద్దతు ఇస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తక్షణం యుద్ధం ఆపాలని జియోనిస్ట్ ఇజ్రాయెల్ ను డిమాండ్ చేస్తోందన్నారు. అమెరికా అండదండలతో ఇజ్రాయెల్ అన్ని అంతర్జాతీయ నియమాలనూ ఉల్లంఘిస్తోందని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలు, ఐక్యరాజ్య సమితి తీర్మానాలు, కనీస ప్రజాస్వామ్య నియమాలు లెక్కచేయడం లేదన్నారు.ముస్లిములు, యూదులు, క్రైస్తవులు కలిసి మెలసి జీవిస్తున్న పాలస్తీనా జాతి ప్రజలపై బ్రిటిష్ సామ్రాజ్య వాదులు తమ దోపిడీ అవసరాల కోసం 'విభజించు పాలించు' సూత్రాన్ని అమలు చేస్తుందన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత మారిన పరిస్థితిలో పాలస్తీనాను వదిలి వెళ్లాల్సి వచ్చినప్పుడు ఏవిధంగా మతం ఆధారంగా ఇండియా –పాకిస్తాన్ అని బ్రిటిష్ పాలకులు విభజించారో దాదాపు అదేవిధంగా పాలస్తీనాలో కూడా విభజించారన్నారు. వీరి అండతోనే 1948 లో ఐక్యరాజ్య సమితి రెండు రాజ్యాల ఏర్పాటుకు తీర్మానించిందని గుర్తు చేశారు. ఇజ్రాయెల్ ఒకదేశంగా ఏర్పరచినప్పటికీ పాలస్తీనా మాత్రం ఏర్పడలేదన్నారు. దీనికి మొదట బ్రిటిష్ తరువాత అమెరికా సామ్రాజ్యవాదులే ప్రధాన కారణమన్నారు. సోషలిస్టు శిబిరం ఉన్నంతవరకు పాలస్తీనా ప్రజల పోరాటానికి అంతర్జాతీయంగా బలమైన మద్దతు ఉండేదన్నారు. సోషలిస్టు శిబిరం ఉనికిలో లేకపోవడం, ఇంకోవైపు అమెరికా సామ్రాజ్యవాదం దాని మిత్ర దేశాల రాజకీయ, ఆర్థిక, సైనిక అవసరాలకు వినియో గించుకోవడం వల్ల సమస్య తీవ్రరూపం దాల్చి విషాదకరంగా తయారైందన్నారు పాలస్తీనా ప్రజల విముక్తి సమస్య మతాలకు అతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రతి ఒక్కరూ పాలస్తీనా కు మద్దతు ఇవ్వాలని కోరారు. సిపిఐ ఎంఎల్ నాయకులు సాగర్, లక్ష్మిరెడ్డి, సిపిఐ నాయకులు అరిగెల సాయి, సయ్యద్ సిరాజ్, ప్రముఖ న్యాయవాది బ్రహ్మం, ఎల్లంకి వెంకటేశ్వర్లు, అజీజ్, రామరాజు, నాగేంద్ర,,స్టాలిన్, ముక్తియార్, శీనయ్య, ఆంజనేయులు ఉన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న నాయకులు

'చదలవాడ' సంతాప సభ

నెల్లూరు :జిల్లా రజక సంఘం అధ్యక్షులు చదలవాడ రమణయ్య మృతి రజకవృత్తిదారులకు తీరని లోటని అఖిల భారత ధోబి మహా సంఘ్ జిల్లా అధ్యక్షులు పాతపాటి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జిల్లా రజక సంఘం అధ్యక్షులు చదలవాడ రమణయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ రజక సంఘంలో 22 ఏళ్ళగా అధ్యక్షులుగా ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించిన చదలవాడ రమణయ్య ఈ నెల 5వ తేదిన మృతి చెందడం బాధకరమన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పర్యటిస్తూ రజకులను చైతన్య పరిచి గ్రామ, మండల, జిల్లా మహాభలు నిర్వహించారన్నారు. రజక మహిళలపై జరిగే అత్యాచారాలకు, హత్యలకు, వివక్షకు, వేదింపులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడంతోపాటు రజకులపై జరిగే దాడులు, దౌర్జన్యాలు, గ్రామ బహిష్క రణలపై ఉద్యమాలు నడిపిన వ్యక్తి అని కొనియాడారు. రజక సంఘాలకు చెందిన పలువురు నాయకులు ,రజక సోదరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 17వ కార్పొరేషన్ డివిజన్‌లో ఇప్పటివరకు రూ. 4.5 కోట్లతో వివిధ స్థాయిల్లో అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆదివారం 17వ డివిజన్లోని శ్రామిక నగర్ , వెలగచెట్టు సెంటర్‌లో రూ. 80 లక్షలతో నిర్మించిన సిసి రహదారులకు నగర మేయర్ పొట్లూరి స్రవంతిజయవర్ధన్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానికుల నుద్దేశించి మాట్లాడారు. అభివృద్ధిని దష్టిలో ఉంచుకొని మరో రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. డివిజన్ అభివద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారు. రూరల్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధి చేసి జిల్లాలో ప్రథమ స్థాయిలో నిలుపుతానని తెలిపారు. విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,17వ డివిజన్ కార్పొరేటర్ పి సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, పాముల రమణయ్య, డివిజన్ నాయ కులు పాశం తిరుపతి, రామకష్ణారెడ్డి, గోపి,శశి, మల్లి, శ్యామ్, వెంకటేష్, గణేష్ ఉన్నారు.

రాజరాజేశ్వరి ఆలయంలో పూజలు

నెల్లూరు దర్గామిట్టలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానంలో శ్రీమీనాక్షి దేవి సమేత శ్రీ సుందరేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ సుందరేశ్వరస్వామి వారి నూతన ధ్వజ ప్రతిష్టాకుంభాభిషేక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ధ్వజారోహణ ప్రతిష్టాపన కార్యక్రమంను నిర్వహించారు. ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతిజయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, దేవస్థానం చైర్మన్ గూడంశెట్టి దొరబాబు, 28వ డివిజన్ ఇన్చార్జి నెల్లూరు మధున్ మోహన్, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి,28 డివిజన్ కన్వీనర్లు సురేష్ రెడ్డి, వెంకట శ్రీధర్, రమణయ్య, కష్ణ ప్రసాద్, మల్లికార్జున, కష్ణ మోహన్ రెడ్డి, భార్గవి రెడ్డి, మోహన్ నాయుడు, శివరామ కష్ణ ఉన్నారు.

దళిత రైతుకు న్యాయం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో దళిత రైతు అంగులూరి కొండయ్య భూములను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రతినిధి బృందం పరిశీలన చేసింది. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో దళిత రైతు కొండయ్య మాట్లాడుతూ 1988లో ప్రభుత్వం 210–1,3ళక్ష 2.86 సెంట్లు అసైన్‌మెంట్ భూమి ఇచ్చారని అందులో పంటలు పండిం చుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని వారికి తెలిపారు. తమ గ్రామ భూస్వామి మలిరెడ్డి పెద రాఘవరెడ్డి నా భూమిని కాజేయడానికి పూనుకొని నేను వేసిని పంటను ప్రతిసారి చెడగొడుతూ తనపై దౌర్జన్యానికి దిగుతున్నాడని, నీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకో అని బెదిరిస్తున్నాడని నాయకులకు వివరించారు. వేల రూపాయలు ఖర్చు చేసి పంట వేస్తే ఆ పంటను చెడగొట్టి నన్ను ఇబ్బందులుకు గురిచేస్తున్నారని, రెవిన్యూ,పోలీసులకు పిర్యాద్ చేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. తాను గుండె జబ్బుతో బాధపడు తున్నాను. కుటుంబ పోషణ అంతా తన మీదనే ఆధారపడి ఉందని అధికారులు కూడా అతనికే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి ఆధారలు లేకపోయిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని,అతనికి ఎలాంటి హక్కులు కానీ,ఆధారాలు గానీ లేవని అని నాకే ఉన్నాయని చెప్పారు.పంటలు వేసిన తరువాత చెడగొట్టడం ఇది నాలుగోసారి అని అయిన అధికారులు స్పందింకపోవడం, అతనిపై చర్యలు తీసుకోకపోతే మా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని రైతు సంఘం నాయకులు ఎదుట వాపోయారు. నా భూమిని నాకు దక్కకుండా వేరే వాళ్లకు కట్టబెట్టడానికి పూనుకుంటే చావు తప్ప మరోమార్గం లేదని,మా చావులకు ప్రభుత్వం భాధ్యత వహించాలిసన ఉంటుందన్నారు.పెద్ద రాఘవరెడ్డికి ఇప్పటికే 20 ఎకరాలు భూమి ఉందని,నా మొర ఆలకించి నా భూమిని పెద్ద రాఘవరెడ్డి భారిన పడకుండా నాకు న్యాయం చేయాలని కోరారు.రాఘవరెడ్డి మీద ఎస్సి,ఎస్టి అట్రాసిటి చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జి.వెంకటేశ్వర్లు.దువ్వూరి జాన్,దాసరి మాలకొండ్రాయుడు ప్రభుత్వాని డిమాండ్ చేశారు.కొండయ్య భూమి కొండయ్యకే దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,లేకుంటే తహశీల్దార్ కార్యాలయం వద్ద వద్ద ప్రజలతో కలిసి ఆందోళన చేపటాల్సి ఉంటుందని నాయకులు హెచ్చరించారు.

24న ఎస్ఎఫ్ఐ 'చలో కలెక్టరేట్'

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు కాలేదని, కాలేజీ,స్కూల్, హాస్టళ్ల సమస్యలనును పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రకటించింది. ఆదివారం స్థానిక బాలాజీ నగర్ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం , శ్రీ హర్ష, పి, శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన విఆర్ డిగ్రీ కళాశాలను తిరిగి ప్రారంభించాలన్నారు ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి అమ్మఒడి ప్రభుత్వం అందజేయాలన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలన్నారు. వసతి దీవెన రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.10 వేలు మాత్రమే అందజేస్తుందన్నారు. దీంతో పభుత్వం దాదాపు రూ.1600 కోట్ల మిగల్చుకుందన్నారు. ఇవన్ని చూస్తుంటే కొత్తగా పెట్టిన నిభంధన కూడా విద్యాదీవెన, వసతి దీవెన పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. పలు డిమాండ్ల సాధన కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నామనాన్రు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వి, నరేంద్ర, బాలాజీ, సంతోష్, అశ్విన్, సుమంత్, కిరణ్, పవన్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు

అధ్వానంగా రహదారులు : టిడిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇలాఖాలో (సర్వేపల్లి నియోజకవ ర్గం)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని టిడిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన తోటపల్లిగూడూరు మండలం, కోడూరు బీచ్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తుందని, రహదారుల బాగోగుల గురించి పట్టించుకున్న వారే లేకుండా పోయారన్నారు. వైసిపి అసమర్థ, అవినీతి, అక్రమ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని సురే ష్ రెడ్డి చెప్పారు. తక్షణమే రహదారులకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి కార్యదర్శి ఎం శ్రీనివాసులు, నాయకులు ఊటుకూరు అవినాష్, ఊ టుకూరు శ్రీనివాసులు, చింతా సీతారామయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

గంట బహూకరణ

పొదలకూరు పట్టణంలోని శివాలయం ఆవరణంలో ఉన్న అయ్యప్ప స్వామి వారి దేవస్థానానికి స్థానిక భక్తుడు ఆకులూరు హేమంత్ , వెంకట అనురాధ దంపతులు స్వామివారికి రూ 75 వేలు విలువ చేసే సోపానాలను ఆదివారం బహుకరించారు. పట్టణానికి చెందిన మరోక భక్తుడు జనకల శ్రీనివాసులు, లక్ష్మీ దంపతులు దేవస్థానానికి గుడిగంట ను బహుకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మొలబంటి శేఖర్ బాబు, చొప్పా వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, ఆకులూరు.మధు దంపతులు, జయమూర్తి రెడ్డి,అయ్యప్పలు, అయ్యప్ప స్వామి ఉన్నారు.

ఇంటింటా టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ఆధ్వర్యంలో బాబూ ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని 15వ వార్డు ఖాజీపాలెం, ముళ్ళపాలెం ప్రాంతాల్లో ఆదివారం చేపట్టారు. టిడిపి కందుకూరు నియోజవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాల ద్వారా ఏయే కుటుంబానికి ఎంత మొత్తం నగదు జమ చేస్తారో వివరిస్తూ బాబు ష్యూరిటీ బాండ్ల ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముస్లిములను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక వారికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం సమాజానికి అన్ని విధాలుగా చంద్రబాబునాయుడు మేలు చేశారన్నారు. ఇమామ్, మౌజాన్ లకు జీతాలు ఇవ్వడం, పేదలకు విదేశీ విద్య, పండుగ సందర్భంగా రంజాన్ తోఫా పంపిణీ, పేద ఆడబిడ్డల పెళ్ళి కోసం దుల్హన్ పథకం, చిరు వ్యాపారాల కోసం దుకాన్ మకాన్, మసీదు రిపేర్లకు నిధుల కేటాయింపు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడం, వంటివి చేపట్టారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, వార్డు నాయకులు హాసీం, అబ్దుల్లా, అమీరుల్లా హాజీబాషా, జిలాని, సలాం, గౌస్ బాషా, నజీర్, పార్టీ నాయకులు చిలకపాటి మధు, వడ్రెళ్ళ రవిచంద్ర, షేక్ మున్నా, షేక్ రూబీ ఉన్నారు.

కందుకూరులో..

నెల్లూరు సిటీ : ఒక్కసారి వైసిపికి ఓటు వేసి మోసపోయామని, ఈసారి అలా జరగదని టిడిపికి ఓటు వేసి గెలిపించి తీరుతామని.. ప్రజలు ఎక్కడికి వెళ్లినా చెబుతున్నారని మాజీ మంత్రి పొంగురు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 50వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈసందర్భంగా వైసిపి అరాచకాలను.. .వైఫల్యాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2024లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజనాయుడు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, 50వ డివిజన్ అధ్యక్షుడు కపిర శ్రీనివాసులు,నగర మహిళ అధ్యక్షురాలు కపిర రేవతి,లాజర్, రంగనాధం, ముజీబ్, హఫీజ్, అనిల్ ఉన్నారు.

నెల్లూరులో..

'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది'..

టిడిపి, జనసేన నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

రహదారులు అధ్వానంగా ఉండి తరచూ ప్రమాదాలు జరిగిన ప్రజలు మరణిస్తున్నా వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని టిడిపి, వైసిపి జనసేన నాయకులు విమర్శించారు. టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్, వెంకటరెడ్డి నగర్ లింక్ రోడ్డు ప్రాంతంలో 'గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది' కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, జి చెంచయ్య, షేక్ అస్లాం మమతా రెడ్డి, జనసేన డివిజన్ అధ్యక్షుడు చుక్కల భీమయ్య ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్ మాట్లాడారు. ప్రభుత్వం చిన్నచిన్న వర్షపు జల్లులకి ఏర్పడిన గుంతలకు కూడా మరమ్మత్తులు చేయలేని దీనస్థితిలో ఉందన్నారు. రూరల్ నియోజకవర్గంలో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రూరల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు హడావుడిగా శంఖుస్థాపనలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో దాదాపుగా 80 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేసి ఉంటే మిగిలిన 20 శాతం పనులు నాలుగున్నరేళ్లుగా పూర్తి చేయలేదన్నారు. మమతా రెడ్డి గుద్దేటి భాస్కర్ షేక్ మౌలాలి ,కష్ణ,షాజహాన్,గీత కష్ణ, దస్తగిరి,కుమార్, ఫరూక్,షేక్ అబ్దుల్లా జనసేన నాయకులు చుక్కల భీమయ్య శేషయ్య పాల్గొన్నారు.

నెల్లూరులో నిరసన తెలుపుతున్న టిడిపి, జనసేన నాయకులు

కందుకూరు : గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకురాలు కె కుసుమకుమారి పరిశీలించారు. టిడిపి, జనసేన ఉమ్మడి కార్యక్రమానికి ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. అధ్వానంగా తయారైన కందుకూరు – దివివారిపాలెం రోడ్డులో రెండు పార్టీల శ్రేణులు నిరసన చేపట్టారు. రాష్ట్రంలో గుంతల రోడ్లు, ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నాయని విమర్శించారు. ఇతర రాష్ట్రాల వారు, మన రోడ్ల దుస్థితిపై సెటైర్లు వేస్తున్నారని, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదని నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, అల్లం వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, కొచ్చర్ల శ్రీనివాసులు, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, కొత్తూరు వెంకట సుధాకర్, సయ్యద్ జియావుద్దీన్, షేక్ రూబీ, షేక్ సలాం, చవిడిపోయిన వెంకటకష్ణ, కోటపురి శీను, షేక్ ఖలీల్, రాజశేఖర్ ఉన్నారు.

కందుకూరులో..

నేడు పిన్సిపల్స్ సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

డికె బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఒ) డాక్టరు ఏ.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ కళాశాలల్లో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల అడ్మిషన్లు, రికగ్నిషన్, పరీక్ష ఫీజు చెల్లింపు, లెక్చరర్ల వివరాల నమోదు, విద్యార్థుల సమాచార సేకరణ,కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో 2024లో జరగబోవు ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణ,సెంటర్ల ఏర్పాటు, సర్టిఫికేట్లను భద్రపరిచడానికి డిజిటల్ లాకర్ ఉపయోగించే విధానం తదితర అంశాలపై చర్చ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి కె.మధుబాబు, సమగ్ర శిక్ష అధికారులు, రిసోర్స్ పర్సన్‌లు పాల్గొంటారన్నారు. కావున జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్ తగిన సమాచారంతో విధిగా హాజరు కావాలన్నారు.

సర్వేపై ప్రజలు ఆందోళన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణం 25వ వార్డు, ఎన్‌టిఆర్ నగర్ కేసరగుంట కాలనీలో ప్రభుత్వ భూమి ఉందనే సాకుతో మున్సిపల్, మండల సర్వేయర్ రోజుకో రకంగా సర్వే చేస్తూ అక్కడ వారిని భయభ్రాంతులకి గురి చేస్తున్నారని విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు పడకండ్ల ప్రసాద్ ఆరోపించారు. విశ్వబ్రా హ్మణ శ్మశాన వాటిక దగ్గర ఉన్న స్థలం కోసం 2022 నుంచి ఇప్పటికీ 5సార్లు మండల సర్వేయర్ ,మునిసిపల్ సిబ్బంది సర్వేసేసినా ప్రయోజనం లేదన్నారు. 5సార్లు సర్వే 5రకాలుగా వచ్చిందని, మండల సర్వేయర్‌లో నైపుణ్యం లేకనా.. లేక గహ నిర్మాణాలకు అడ్డగోలుగా వంకర్లు తిప్పి మార్కింగ్ ఇస్తే వారు భయపడి భారీ మొత్తంలో కాసుల ఇసారని కక్కుర్తి పడి ఈ పని చేస్తునాడనే విషయం విషయం అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సర్వే కచ్చితంగా రావాలంటే 873సర్వే నంబర్ ప్రభుత్వ పసు వైద్య శాల కొలత వెయాల్సి ఉందంటున్నారు. 894/1సర్వే నంబర్ ఫైర్ స్టేషన్ , విశ్వ బ్రాహ్మణ స్మశాన స్థలం ,చాకలి మాన్యం, కలిపి కొలత వేయాల్సి ఉందుంటున్నారు. అదీ గాక కొలత వేసే ముందు అక్కడ నివసించేవారికి నోటీసులు ఇచ్చి వారి అభిప్రాయాలను తీసుకొని సర్వే చెయాల్సి ఉందని, అవి పాటించడం లేదంటున్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకే రకరకా కొలతలు వేస్తున్నారని ప్రజలు అనుమానిస్తున్నట్లు ప్రసాద్ చెప్పారు. దీనిపై న్యాయ పోరాటం



రోజుకో హద్దుగా ఉన్న కర్ర గుర్తు ఇది..

ప్రసాద్

ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : ప్రయివేటు పాఠశాలలకు ఎనిమిదేళ్ల గుర్తింపు సాధించడంలో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కృషి అభినందనీయమని పలువురు ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు పేర్కొన్నారు. ఆదివారం మాగుంట లేఅవుట్‌లోని కష్ణ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మూడు జిల్లాల నుంచి వచ్చిన పలువురు ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు కలిశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు గుర్తింపు సాధించినందుకు ఆయన్ను సత్కరించాచరు. ఎంఎల్‌సి ఎన్నికలకు ముందు చంద్రశేఖర్ రెడ్డి ఎనిమిదేళ్ల గుర్తింపు తీసుకొస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు సాధించారని కొని యాడారు. అందుకు సంబంధించిన జిఒ నెంబర్ 90 ప్రభుత్వం విడుదల చేయడం సంతోషకరమన్నారు. ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగు తున్నారని కొనియాడారు. అనంతరం పలువురు ప్రయివేటుపాఠశాలల కరస్పా ండెంట్లు..ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని సత్కరించారు.

ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం : యర్రారెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున బావమర్ది గోపిదేశి శ్రీహరి వివాహం లావణ్యతో మండలం కేంద్రమైన లింగసముద్రం పంచాయితీలోని జంపాలవారిపాలెం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహం కార్యక్రమానికి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి వచ్చి నూతన వధువరులను ఆశీర్వదించారు. అంతకముందు లింగస ముద్రంలో శనివారం రాత్రి జరిగిన మలిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుమారుడి వివాహనికి రాలేకపోడంతో ఇంటికి వెళ్లి నూతన వధువరుల మహీధర్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమానికి ఎంపిపి పెన్నా కృష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ మేకనబోయిన శ్రీనివాసులు,చినసవని సర్పంచ్ దామా సీతారామయ్య,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,వైసిపి నాయకులు సూరం కొండారెడ్డి,నోటి వెంకటేశ్వరరెడ్డి,బక్కముంతల ఓంకారం, డబ్బుగొట్టు మాధవ, తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

పజాశక్తి-కందుకూరు : పట్టణంలోని వెంగమాంబ కళ్యాణ మండపంలో లింగసముద్రం మండలం వీరరాఘవని కోట గ్రామానికి చెందిన మన్నం బ్రహ్మయ్య, లక్షమ్మ కుమారుడు మల్లికార్జున, నవ్య శ్రీ వివాహం కందుకూరు పట్టణంలోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన నవులూరి శ్రీనివాసులు, విజయలక్ష్మి కుమారుడు నాగలక్ష్మణ నాయుడు, మనీషా వివాహం జనార్ధనకాలనీలో ఏలూరి సుబ్బారావు, పద్మ కుమారుడు సంజీవరావు, లక్ష్మీ ప్రసన్న వివాహం, వలేటివారిపాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన పరిటాల వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి కుమారుడు మనోజ్ కుమార్, గాయత్రి వివాహ కార్యక్రమాలు జరిగాయి. ఈ వివాహాలకు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య ఉన్నారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం విప్పగుంట రోడ్డులో మార్కెట్ యార్డు గోడ ప్రక్కన ఉన్న వారికి వస్త్రాలు పంపిణీ చేశారు. మధిర ఆదరణ అనాధ వద్ధాశ్రమంలో ఉన్న వారికి రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టీమిండియాలా గడపగడపకు మన ప్రభుత్వం సంక్షేమ పథకాలతో దూసుకెళు న్న నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి పట్టణ ప్రజలు యువత క్రికెట్ ప్రేమికులు అభినందనలు తెలిపారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి ఏర్పాటు చేసిన టీమిండియా ఫైనల్ మ్యాచ్ వీక్షణ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు ప్రయాణికులు యువతీ యువకులు క్రికెట్ ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలతో వరల్డ్ కప్‌లో టీమిండియా ఎలాగైతే దూసుకెళ్తుందో రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గంలో సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అలాగే దూసుకు వెళ్తున్నారని తెలిపారు. 2024లో జగన్ ముఖ్యమంత్రిగా నియోజకవర్గంలో ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. 140 కోట్లమంది ప్రజల నమ్మకాన్ని టీమిండియా గెలుపుపై ఉందని ఈ ఫైనల్ మ్యాచ్‌ను ఓ పండుగ వాతావరణంలో జరుపుకునేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్తుజ హుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, వైసిపి యువజన ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, నాయకులు ఇత్తడి రమణయ్య, తదితర వైసిపి నాయకులు, పట్టణ యువత, క్రికెట్ ప్రేమికులు పాల్గొన్నారు.

'గీతాంజలి'లో చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కోవూరు

గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆదివారం ఇందిరాగాంధీ మెమోరియల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను జిల్లా చెస్ అసోసియేషన్, గీతాంజలి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వై.సుమన్, ఎపిసిఎ జనరల్ సెక్రటరీ, విజయశంకర్ రెడ్డి, కళాశాల కోసాధికారి, ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ వైస్ ప్రెసిడెంట్‌తో ప్రారంభోత్సవాన్ని విజయవంతంగా చేశారు. వైస్.సుమన్ మాట్లాడుతూ గీతాంజలి కళాశాల తమకెంతో సహాయం చేసిందని ఇదివరకు రెండు టోర్నమెంట్లు కూడా విజయవంతంగా ఇక్కడ నిర్వహించామన్నారు. వై విజయ శంకర్ రెడ్డి మాట్లాడుతూ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొనే అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ చెస్ టోర్నమెంట్ను విజయవంతంగా ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో ఐ.ఎం.రవితేజ, ఇంటర్నేషనల్ మాస్టర్ ఫ్రొంఇండియా, డి.శ్రీహరి, ఎపి హైకోర్టు అడ్వకేట్ బి. సత్యనారాయణ, ఎపిసిఎ ప్రెసిడెంట్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకటేష్, పి.అశోక్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్, వి.హరిప్రసాద్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్, వై.మురళికృష్ణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎఒ ఎ.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎపై కౌన్సిలర్ ఆరోపణలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి

ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన తనను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మద్యం వ్యాపారం చేసేవాడినని తెలిపారు. వైసిపి ప్రభుత్వం మద్యం పాలసీగా మార్చడంతో ఆయన తన షాపులను ప్రభుత్వానికి లీజుకు ఇచ్చామన్నారు. ఆత్మకూరు ఎఎస్‌పేటలో ఉన్న ఆయన షాపుల లీజును రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ రెండు షాపుల లీజు రద్దు ఎక్సైజ్ అధికారులు రద్దు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా, తన రెండు షాపుల లీజు రద్దు చేయడం వెనక కక్ష సాధింపు చర్యల్లోనే భాగంగా జరిగిందని సూరా భాస్కర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డిని తాను గతంలో కలవడంతో తనపై కక్ష పెంచుకున్నారన్నారు. వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన తనకు అప్పటి నుంచే వార్డు అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని తెలిపారు. ఇటీవల ఆనం రామనారాయణ రెడ్డి వెంట నడవడం తనను ఆర్థికంగా దెబ్బతీయాలని, ఈ లీజులను రద్దు చేశారన్నారు. వైసిపి అంటే ప్రజల్లో వ్యతిరేకత ఇలా వేధిస్తారనే భయంతో వారు మౌనంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు.. వరికుంటపాడుకు చెందిన షేక్ మీరావలీ(50) అనే వ్యక్తి 2వ తేదీన ద్విచక్ర వాహనంపై వస్తున్న నేపథ్యంలో ప్రమాదవశాత్తు దత్తునూరు మండలం నందిపాడు వద్ద ఆగి ఉన్న కట్టెల ట్రాక్టరును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నెల్లూరు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

విలేకరిపై దాడి సిగ్గుచేటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వైసిపి నాయకుల చేతిలో దాడికి గురై ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చేజర్ల దినపత్రిక విలేకరి బొగ్గుల తిరుపతిరెడ్డిని ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వంశీధర్ రెడ్డితో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించారు. ఈ దాడి సంఘటనను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు బుజ్జిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, కారటంపాటి సుధాకర్, బత్తల కృష్ణయ్య, కుంకు, బాలయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి ముక్కు రాధాకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రంలో బిసిలపై దౌర్జన్య కాండ

- టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర

ప్రజాశక్తి-కలిగిరి

నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో బిసిలపై పూటకో దాడి, రోజుకో హత్య అన్నట్లు సాగుతోందని, బిసిలపై ఎన్నాళ్లీ దౌర్జన్య కాండ అని టిడిపి బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర అవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో బిసిలకు రిజర్వేషన్లు కరువయ్యాయని, అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయన్నారు. టిడిపి హయాంలో టిటిడి చైర్మన్‌గా బిసిలకు మూడుసార్లు అవకాశం కల్పిస్తే వైసిపి హయాంలో సొంత సామాజిక వర్గానికి కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. వైసిపి బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని బిసిలు తమసత్తా చూపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. బడుగు బలహీన వర్గాలు చంద్రబాబు పాలన కోసం ఎదురుచూస్తున్నాయని వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన 30బిసిల సంక్షేమ పథకాల ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి బిసిలకు చేస్తున్న అన్యాయాన్ని అందరూ గమనిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ప్రజా ప్రభుత్వం బిసిల ప్రభుత్వం ఏర్పడడం తథ్యమన్నారు.

వైసిపి పాలనలో రోడ్లు అధ్వానం

జలదంకిలో...

కావలిలో...

ప్రజాశక్తి-జలదంకి

వైసిపి పాలనలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ జనసేన టిడిపి నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం జలదంకిలోని గట్టుపల్లి రోడ్డు సెంటర్లో గుంతలమయమైన రోడ్డు వద్ద తమ నిరసనను తెలియజేశారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, టిడిపి సీనియర్ నేత వంటేరు జయచంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ప్రభుత్వ తీరును విమర్శించారు. బటన్లు నొక్కడమే తప్ప, రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ప్రభుత్వ తీరును ఎండగట్టారు. జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా రంజకపాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, చామదల యువనేత మునగాల తిరుమలరెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, జాజుల శివరామయ్య, ఏగూరి రఘు, జనసేన మండల అధ్యక్షులు తోట మురళి, కొండాపురం అధ్యక్షులు ఆకుల వెంకట్, మండల కమిటీ సభ్యులు తెలపోలు రమేష్, సురేష్, అరవింద్, వేణు, మాధవరావు, అన్వేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీలు ఉమ్మడిగా కావలి పట్టణం ముసునూరు ఇందిరమ్మ కాలనీ రోడ్డులో ఆదివారం "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" కార్యక్రమం నిర్వహించారు. ఇరు పార్టీ శ్రేణులు సిఎం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలోని రోడ్ల దుస్థితిని పత్రిక విలేకరుల ద్వారా ప్రజలకు చూపుతున్నామన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందని, కనీసం గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. ఈ రోడ్ల దుస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ప్రజలకి ఎవరు అభివృద్ధి చేస్తారు.. ఎవరు దోచుకుంటారో.. అర్థం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే వైసిపికి బుద్ధి చెప్పి, తెలుగుదేశం, జనసేనల ఐక్య అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్రంలో సుపరిపాలనకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేసిన టిడిపి, జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరి నాయుడు, శానం హరి, పఠాన్ అమీర్‌ఖాన్, జ్యోతి బాబురావు, బాలకోటయ్య, మంచాల ప్రసాద్, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, తోట శరణ్ కుమార్, బెల్లం కొండ వెంకటేశ్వర్లు, వీర మహిళ భవాని, మహేంద్ర, నాగార్జున, గుడిపల్లి వెంకయ్య, బెల్లంకొండ మస్తాన్, కోఆర్డినేటర్ సుధీర్, గుంటపల్లి కృష్ణయ్య, జానీ, రాజా, మల్లికార్జున, ఆది, షమ్మీ, వినయ్, ధనుష్, ఇమ్రాన్, జపుల్ల, రామ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరులో...

ప్రజాశక్తి-వరికుంటపాడు (దుత్తలూరు) : దుత్తలూరు మండలంలో కనీసం రహదారుల్లో గుంతలను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం ఉందని జిల్లా విభిన్న ప్రతిభవంతుల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాసులు పేర్కొన్నారు. జనసేన, టిడిపిలు కలసి రహదారుల దుస్థితిపై గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే కార్యక్రమాన్ని పేరుతో చేపట్టారు. రహదారుల దుస్థితిపై మండలంలోని రాచవారిపల్లి నుంచి భైరవరంకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం జనసేన మండల కన్వీనర్ దుంపలగడ్డ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారులు, గోతులు చెరువులను తలపిస్తున్నా ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందన్నారు. టిడిపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తల శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిపి, జనసేన ఆధ్వర్యంలో వచ్చే ఎన్నికల్లో సైకో జగనను గద్దెదింపుతామన్నారు. కార్యక్రమంలో ఐటిడిపి మండల కన్వీనర్ సింగవరపు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి తమ రెండు పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు కుట్ర పన్నుతోందని, టిడిపి – జనసేన కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు ముగింపు పలికేందుకు జనసేన, టిడిపి సమష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అధ్యక్షులు యనమల చిన్న, వరాలు, దుగ్గుబాటి నరేష్, షేక్ ఖాజామస్తాన్, లక్ష్మి శెట్టి ప్రసాద్, ప్రకాష్, నందా నవీన్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కలిగిరిలో...

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలో జనసేన, టిడిపి ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే నినాదంతో అధ్వానంగా ఉన్న రోడ్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి 4 సంవత్సరాల 8నెలలు గడుస్తున్నా ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఎంతచెప్పినా దున్నపోతు మీద వర్షం పడినట్లు వ్యవహరిస్తుందన్నారు. టిడిపి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం అని గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను అన్యాయం చేశారని, రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం కూటమిని గెలిపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఊస మాల్యాద్రి, టిడిపి జనసేన నాయకులు బండారు మల్లికార్జున, కృష్ణంశెట్టి దిలీప్ కుమార్, స్వర్ణ కొండయ్య, కొండపల్లి వెంకటరావు, పొన్నం నాగేష్, కోసూరి సురేష్, నిశంకర సురేష్, గంగిశెట్టి సురేష్, నిశంకర రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్(చేజర్ల)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నారని చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం రెండోరోజు చేజర్ల సచివాలయం పరిధిలోని తిమ్మాయిపాలెం, బోడిపాడు, చేజర్లవారి కండ్రిక గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా సచివాలయ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను గ్రామంలోనే పొందేలా చేశారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి తెచ్చే విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్. పాడి రైతుల కోసం బల్ మిల్క్ కలెక్షన్ భవనాలను అందుబాటులోకి తెచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోనే సమస్యలను తెలుసుకొని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామన్నారు. తిమ్మాయపాలెంలో ప్రజలు తమకు సైడ్ కాలువలు కావాలని కోరారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపి సైడ్ కాలువలు ఏర్పాటు చేయిస్తానన్నారు. చేజర్ల కండ్రికలో రోడ్లు సైడ్ కాలువలు కావాలని కోరారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అనంతరం సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవులు వెంకటేశ్వర్లు, మండల వైసిపి నాయకులు బోయిళ్ల మాలకొండ రెడ్డి, బొడిపాడు వైస్ సర్పంచ్ రత్నారెడ్డి, రసూల్, వార్డు సభ్యులు పెంచల స్వామి, పెంచల నారాయణరెడ్డి, కళ్యాణ్, పెంచలయ్య, బాలయ్య, సచివాలయం సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సంగం

మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలోని హరిజనవాడలో సీతాలమ్మ, శ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని గ్రామపెద్దలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు

ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సీతారామపురం

తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలం లోని బసినేనిపల్లి గ్రామంలో ఉదయగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రమేష్ నాయుడు మాట్లాడుతూ భారతదేశానికి తొలి ప్రధానిగా మూడు పర్యాయాలు ఎన్నికవడం, బ్యాంకులను జాతీయం చేయడం, పేదలకు కూడు, గుడ్డ, గూడు కల్పించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. భారతదేశంలో అభివృద్ధి ఇందిరా గాంధీ హయాంలోనే ప్రారంభమైందన్నారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ నుండి ఎంపిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచి ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాల అభివృద్ధి పరిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సంగారెడ్డి, మేడ్చల్ ప్రాంతాలలో ఇండస్ట్రియల్‌ను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని కొనియాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆమె మనవడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని జోస్యం చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఫలితాలను పునరావృతం చేస్తుందన్నారు. ప్రతిరైతు కుటుంబానికి రూ. 5లక్షలను ఇచ్చి రూ. 2లక్షల మేర రుణాలను మాఫీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీతారామపురంలోని ఘటిక సిద్ధేశ్వరానికి రహదారి నిర్మాణ పనులకు అటవీ శాఖ నుండి అనుమతులు తీసుకొచ్చి రహదారిని ఏర్పాటు చేస్తామన్నారు. నందిపాడు నుండి నందవరం వరకు రోడ్డు అధ్వానంగా ఉందని, ఉదయగిరి జిల్లా అయితే ఉదయగిరి ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఉదయగిరి నుండి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు వంద కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉందని తద్వారా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అదే ఉదయగిరిని జిల్లాగా మారిస్తే ఇక్కడి ప్రాంతం అభివద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎంపిపి బాలయ్య, సీతారామపురం కాంగ్రెస్ అధ్యక్షులు కానాల హజరత్తయ్య, సీనియర్ నాయకుడు కాణాల ఖాజవలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నం నాగరాజు అన్నారు. శనివారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవూరు దేవకుమార్ రెడ్డి సూచనలతో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చేవూరు శ్రీధర్‌రెడ్డి నాయకత్వంలో వన్నం నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వన్నం నాగరాజు మాట్లాడుతూ దేశంలోని మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన ఉక్కు మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఆమె దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగపట్ల రామ్‌కీ, ఎస్‌డి రసూల్, ఎ.వేణు, కె.విష్ణు, ఎల్.రవీంద్రనాథ్ రెడ్డి, కె.శ్రీనివాసులు, ఎస్‌డి అమీర్ భాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు

నేడు మత్స్యకారుల సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజకవర్గ పరిధిలో ఉన్న సముద్ర తీర ప్రాంతంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలను తమిళనాడు మత్స్యకారులు నాశనం చేయడంపై సోమవారం జలదంకిలో మత్స్యకారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొంతకాలంలో ఇతర రాష్ట్రాల మత్స్యకారులు, ఆంధ్ర రాష్ట్ర మత్స్యకారుల వలలను నాశనం చేయడం వల్ల మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు నష్టాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని సిఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని పోగా ఆయన వెంటనే స్పందించి మత్స్యకారుల ఇబ్బందులు తొలగించేందుకు సముద్ర తీర ప్రాంతంలో గస్తీ తిరిగేందుకు పెద్ద బోటు ఏర్పాటు చేశాడని, సోమవారం జువ్వలదిన్నె గ్రామంలో ఉదయం 8గంటలకు పెద్ద బోటును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని మత్స్యకారులు, కాపులు, పెద్ద కాపులు, మండల కన్వీనర్లు, మత్స్యకార నాయకులు, వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గృహ సారథులు, వలంటీర్లు, గ్రామస్తులు అందరూ పాల్గొంటారని తెలిపారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి

'కాకర్ల' ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజల కోసం ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ చేస్తున్న విషయం విదితమే. అందులో భాగంగా 180వ రోజైన ఆదివారం "సంజీవని ఆరోగ్యరథం ద్వారా సీతారామపురం మండలంలోని సింగారెడ్డి పల్లి పంచాయతీలోని రామాలయం వద్ద అనారోగ్య సమస్యలు ఉన్న 139 మంది గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీతో కూడిన వైద్య సేవలందించారు. కార్యక్రమంలో మండల ట్రస్ట్ కోఆర్డినేటర్ సుమన్, సభ్యులు పాల్గొన్నారు.

సొసైటీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

సహకార సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న పడుగుపాడు "సహకార పరపతి సంఘం" కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం 70వ సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సహకార ఎడ్యుకేషనల్ అధికారి శ్రీనివాసులు జెండా విశిష్టతను రైతులకు వివరించారు. అనంతరం డివిజనల్ కోఆపరేటివ్ అధికారి తిరుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రైతులు, అధికారులు ప్రమాణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌డిఎల్‌పిఒ కెవి సుభాషిణి, కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి, ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాసులు, సొసైటీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

పలుచోట్ల గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజాశక్తి-అనంతసాగరం

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 6వ రోజు ఆదివారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ఝాన్సీలక్ష్మీబాయిల చిత్రపటాలకు శాంతినికేతన్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరాగాంధీ నాలుగుసార్లు ప్రధాన మంత్రిగా పేదబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా 20సూత్రాల పథకాలను ప్రవేశపెట్టి దేశప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సైన్యంతో వీరోచిత పోరాటం చేసిన ఝాన్సీలక్ష్మీబాయి మహిళా లోకానికి ఆదర్శమన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రంథాలయ భాండాగారి నారాయణరావు, ఉపాధ్యాయులు హజరత్తయ్య, హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందంజలో ఉండాలని గ్రంథాలయ అధికారి నిరూప అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విడవలూరు గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం, ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ ఎనలేని సేవలు అందించారని తెలిపారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో అందరూ నడవాలన్నారు. స్థానిక మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత పాఠశాల లైబ్రరీయన్ శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : దేశ స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవడమే కాకుండా వారి అడుగుజాడల్లో నేటి యువత పయనించాలని గ్రంథాలయ బాండాగారి జె.సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వారం 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయురాలు దివినమ్మ, ప్రధానోపాధ్యాయురాలు కె.భారతలను శాలువా పూలమాలతో సన్మానం చేశారు.

ప్రజాశక్తి-సంగం : సంగం లైబ్రరీలో లైబ్రేరియన్ రవీంద్రారెడ్డి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్ పాల్గొన్నారు. ముందుగా ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు దిశ యాప్‌పై అవగాహన కలిగి ఉండి తప్పనిసరిగా దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి, నేతాజీ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ మదార భాషా, తదితరులు పాల్గొన్నారు.